ప్రకాశం జిల్లా Date:21.02.2024

జిల్లాకు ముఖ్యమంత్రి గారి పర్యటన దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు

ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఒంగోలు నియోజక వర్గ పరిధిలోని ఎన్. అగ్రహారం జరుగు పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారని, ఈ పర్యటనను అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్. దినేష్ కుమార్ IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు అధికారులను ఆదేశించారు.

బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన హాల్లో ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఒంగోలు నియోజక వర్గ పరిధిలోని ఎన్. అగ్రహారం పర్యాటనకు సంబంధించి సంబంధించి ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్ పి శ్రీ పి. పరమేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శ్రీలత లతో కలిసి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ IAS గారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల 23న ఒంగోలు నగర పరిధిలోని ఎన్. అగ్రహారం వద్ద నిర్వహించనున్న పేదలకు పట్టాల పంపిణీ సభ లో పాల్గొననున్నారని ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించి ఎటువంటి చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి శాఖల వారీగా కేటాయించిన విధులు నిర్వహణపై అధికారులతో సమీక్షించారు.

జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి సుమారు 17 వందల మంది పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.హెలిప్యాడ్, పార్కింగ్, సభా స్థలంలో బ్యారికేడింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. బందోబస్తు ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేపడుతున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ముఖ్యమంత్రి గారి పర్యటనకు విచ్చేసే ప్రజలకు, లబ్దిదారులకు త్రాగునీరు, భోజన వసతి అందించడంలో పక్కా ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని ఎస్పీ గారు సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి శ్రీ శ్రీధర్ రావు, AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు ఆర్డీఓ శ్రీ విశ్వేశ్వర రావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీ జాలిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీమతి వసుంధర, డిటిసి శ్రీమతి సుశీల, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీ దేవనందం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


PARAMESWAR REDDY .P





